ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 17.09.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రపంచ దేశాల అవసరాలు తీర్చడానికి నూతన, విశ్వసనీయ తయారీ కేంద్రాల ఏర్పాటు కోసం భారతదేశం వేగంగా సిద్ధమవుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

2. న్యూఢిల్లీలో వాణిజ్య బొగ్గు గనుల 16వ విడత వేలాన్ని కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ ఈరోజు ప్రారంభించింది.

3. భారతదేశానికి వచ్చే భూటాన్ పౌరుల కోసం అంతర్జాతీయ యూపీఐ రెండో విడతను విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్, ఆ దేశ ప్రధానమంత్రి షెరింగ్ తోబ్గే తో కలిసి ప్రారంభించారు.

4. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో మూడు టీ20 సిరీస్‌లో భాగంగా ఈరోజు భారత్, అఫ్గానిస్థాన్‌తో మూడోవది, చివరి మ్యాచ్ ఆడుతుంది.

**EVE. PM-SEMICON INDIA**

ప్రపంచ దేశాలు నూతన, విశ్వసనీయ తయారీ కేంద్రాల కోసం వెతుకుతున్నాయని, ఆ అవసరాలను తీర్చడానికి భారతదేశం వేగంగా సిద్ధమవుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. న్యూఢిల్లీలోని యశోభూమిలో 'సెమికాన్ ఇండియా 2026'ను మోదీ ఈరోజు ప్రారంభించారు. అంతర్జాతీయ తయారీ రంగానికి భారత్ నమ్మకమైన గమ్యస్థానమని, AI రంగానికి పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో సాంకేతికత ప్రాధాన్యం మారిందని అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధితో పాటు దేశంపై ప్రపంచ వ్యాప్తంగా నమ్మకం పెరుగుతోందని ప్రధాని

తెలిపారు. సవాళ్లతో కూడిన వాతావరణంలోనూ భారత్ 7.8 శాతం అభివృద్ధి రేటును నమోదు చేసిందని, జపాన్ క్రెడిట్ రేటింగ్ సంస్థ సైతం భారత్ రేటింగ్‌ను మెరుగుపరిచిందని గుర్తు చేశారు.

**బైట్ ... PM-GROWTH-7.8**

ఇండియా సెమీకండక్టర్ మిషన్ 2.0 కింద కేటాయింపులను 8 బిలియన్ డాలర్ల నుంచి 13.5 బిలియన్ డాలర్లకు పెంచినట్లు ప్రధాని వెల్లడించారు. ఇప్పటి వరకు 12 చిప్ తయారీ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. న్యూఢిల్లీలో ఇటీవల విజయవంతంగా జరిగిన బ్రిక్స్ సదస్సులో 'న్యూఢిల్లీ డిక్లరేషన్' ఏకగ్రీవంగా ఆమోదం పొందడం భారత్‌పై ప్రపంచానికి ఉన్న విశ్వాసానికి నిదర్శనమన్నారు.

**బైట్ ... PM—CHIP**

విదేశాల్లో పరిశోధనలు చేస్తున్న భారతీయ యువత దేశానికి తిరిగి వచ్చి ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పరిశోధన, అభివృద్ధి రంగానికి పరిశ్రమల అధిపతులు నాయకత్వం వహించాలని మోదీ పిలుపునిచ్చారు.

**NSD**

**EARLY VAISHNAW-SEMICON 2026**

భారతదేశ డిజైన్ సామర్థ్యం - ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిందని, సెమికాన్ 2.0 ద్వారా సెమీకండక్టర్ డిజైన్ సంస్థలను ప్రోత్సహించడమే లక్ష్యమని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. న్యూఢిల్లీలో జరిగిన సెమికాన్ ఇండియా 2026 విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ రంగంలో అవకాశాలు పెరగడంతో పెద్ద కంపెనీలు, స్టార్టప్‌లు ముందుకు వస్తున్నాయన్నారు. ఈ సదస్సులో పాల్గొంటున్న ప్రముఖ యంత్ర తయారీ సంస్థల్లో ఒకటి - నేడు 5 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడిని ప్రకటించిందని తెలిపారు. అనేక అంతర్జాతీయ సంస్థలు భారత్‌లో తయారీ కేంద్రాల ఏర్పాటుకు ఆసక్తి చూపుతున్నాయని చెప్పారు.

బైట్ ... ASHWIN-VAISHNAV-ON-INVESTMENT

**NSD**

**COAL MINISTRY-AUCTION**

కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ న్యూఢిల్లీలో వాణిజ్య బొగ్గు గనుల 16వ విడత వేలాన్ని ఈరోజు ప్రారంభించింది. అరుణాచల్ ప్రదేశ్, బీహార్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ 9 రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న 21 పూర్తి శోధిత, 4 పాక్షిక శోధిత గనులతో కలిపి మొత్తం 25 బొగ్గు బ్లాకులను ఈ విడతలో అందుబాటులో ఉంచారు. ఇప్పటి వరకు తొమ్మిది రాష్ట్రాల్లో మొత్తం 147 బొగ్గు గనులను వేలం వేసినట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. వీటి ద్వారా ఏటా 47 వేల 500 కోట్లకు పైగా అంచనా ఆదాయం, 55 వేల కోట్లకు పైగా మూలధన పెట్టుబడులు రానున్నాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బొగ్గు, గనుల శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే భారతదేశ అభివృద్ధిలో బొగ్గు రంగానిది కీలక పాత్ర అని పేర్కొన్నారు. దేశంలో బొగ్గు ఉత్పత్తి గణనీయంగా పెరిగిందని, వరుసగా రెండో ఏడాది కూడా 1 బిలియన్ టన్నుల మార్కును దాటిందని ఆయన తెలిపారు.

**NSD**

**UPI CLARIFICATIONS**

వ్యక్తుల మధ్య జరిగే యూపీఐ చెల్లింపులన్నీ ఉచితంగానే కొనసాగుతాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. నెలకు లక్ష రూపాయల వరకు సంపాదించే వ్యాపారులకు, రూపే డెబిట్ కార్డు లావాదేవీలకు ఎలాంటి చార్జీలు ఉండవు. రైల్వేలు, పెట్రోల్ బంకులు వంటి అత్యవసర రంగాల్లో 2 వేలు దాటిన లావాదేవీలపై 5 రూపాయల చార్జ్ పడుతుంది. కేవలం పెద్ద వ్యాపారులకు జరిగే 2 వేలు దాటిన చెల్లింపులపై 0.4 శాతం ఎమ్‌డీఆర్ భారం పడుతుంది. చిన్న వ్యాపారులను ప్రోత్సహించేందుకు ఎమ్‌డీఆర్ వసూళ్లలో 5 శాతం నిధులతో ప్రత్యేక ఫండ్ ఏర్పాటు చేయనున్నారు. నూతన విధానం యూపీఐ వ్యవస్థను బలోపేతం చేస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది.

**NSD**

**REV JAISHANKAR - BHUTAN**

భూటాన్‌లో పర్యటిస్తున్న కేంద్ర విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్, ఆ దేశ ప్రధానమంత్రి షెరింగ్ తోబ్గే, విదేశాంగ మంత్రి డి.ఎన్. ధుంగ్యెల్ తో కలిసి భారతదేశానికి వచ్చే భూటాన్ పౌరుల కోసం అంతర్జాతీయ యూపీఐ రెండో విడతను ప్రారంభించారు. భూటాన్‌లో ఇప్పటికే యూపీఐ

అందుబాటులో ఉండగా, తాజా చర్యతో రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక డిజిటల్ చెల్లింపుల అనుసంధానం పూర్తయిందని సోషల్ మీడియాలో తెలిపారు. భారత విద్యాసంస్థల్లో భూటాన్ విద్యార్థుల ఉన్నత విద్య కోసం 'నెప్రూ వాంగ్‌చుక్ స్కాలర్‌షిప్' పథకం పొడిగింపు ఒప్పందం ఇరు దేశాల మధ్య జరిగింది. విద్య, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో ఇది ఒక ముందడుగు అని జైశంకర్ అభివర్ణించారు. భూటాన్ చేపట్టిన ఈ-మొబిలిటీ, పర్యావరణహిత రవాణా వ్యవస్థకు భారత్ పూర్తి మద్దతు ఇస్తోందన్నారు. భారత్ - భూటాన్ ప్రత్యేక స్నేహ సంబంధాలపై ప్రధాని తోబ్గే చూపిన చొరవను కొనియాడుతూ... భూటాన్ పురోగతి, సమృద్ధికి భారతదేశం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని జైశంకర్ స్పష్టం చేశారు.

**NSD**

**FINANCE MIN. - CONFERENCE**

వికసిత్ భారత్ వైపు భారతదేశ ప్రయాణానికి నిధుల సమీకరణ అనే అంశంపై కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ రేపటి నుంచి న్యూఢిల్లీలో రెండు రోజుల సదస్సును నిర్వహిస్తుంది. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఆర్థిక మంత్రులు, ఆర్థిక కార్యదర్శుల కోసం ఈ సదస్సును ఏర్పాటు చేసినట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో పాటు పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఆర్థిక మంత్రులు ఈ సమావేశంలో పాల్గొంటారు. భారత అభివృద్ధి ప్రయాణంలో ఎదురయ్యే ఆర్థిక సవాళ్లు, విధానపరమైన ప్రాధాన్యతలపై చర్చించేందుకు ఈ సదస్సు వేదిక కానుంది. ఇందులో స్థూల ఆర్థిక ముఖచిత్రం, వ్యవసాయ రంగ పరివర్తనకు నిధులు, ఇంధన రంగంలో మార్పులకు నిధుల సమీకరణ అనే మూడు కీలక అంశాలపై ప్రత్యేక చర్చలు జరుగుతాయి.

**NSD**

**CRICKET - IND VS AFG**

ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరుగుతున్న మూడు టీ20 సిరీస్‌లో భాగంగా ఈరోజు భారత్, అఫ్గానిస్థాన్‌తో మూడోవది, చివరి మ్యాచ్ ఆడుతుంది. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. మొదటి రెండు మ్యాచ్‌లలో ఘన విజయ సాధించిన

టీమిండియా ఇప్పటికే 2-0 ఆధిక్యంతో సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్ లో కూడా గెలిచి క్లీన్‌స్వీప్ చేయాలని భావిస్తోంది.

**NSD**

**CHOUHAN - GRAM G**

వికసిత్ భారత్ – జి రామ్ జి పథకం ద్వారా అభివృద్ధి చెందిన గ్రామాలను నిర్మించేందుకు కృషి చేయాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అధికారులను ఆదేశించారు. న్యూఢిల్లీలో జరిగిన జాతీయ వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడుతూ... ఈ పథకం కేవలం ఉపాధి కల్పనకే పరిమితం కాకుండా, గ్రామీణ ప్రజలకు ఉపయోగపడే శాశ్వత ఆస్తుల సృష్టికి దోహదపడాలని స్పష్టం చేశారు

**NSD**

**SANJIO EP-I 17.09.2026**

**EVE. PM-SEMICON INDIA**

Prime Minister Narendra Modi has said that the world is looking for new and trusted manufacturing destinations and India is steadily preparing itself to meet this need. Inaugurating SEMICON India 2026 at Yashobhoomi in New Delhi today, Mr Modi positioned the nation as a reliable and continuously prepared destination to meet the new global manufacturing challenges. He discussed how the explosive demand for Artificial Intelligence is shifting the focus from mere transistor size to holistic system integration, including memory placement and heat management.

**(BYTE : PM)**

Mr Modi said that on one side India's economy is growing and the other side, global trust in India is also growing. He said, despite the challenging global environment, India recorded a growth rate of 7.8 per cent. Prime Minister said, at the same time, Japan’s credit rating agency also upgraded India's sovereign rating. Mr Modi said, every citizen of the country is working with a commitment to build a developed India. Prime Minister said, India's semiconductor ecosystem is expanding rapidly and it is is opening new opportunities for innovation, investment and growth.

(**Byte - Narendra Modi)**

Prime Minister Modi said, India Semiconductor Mission 2.0 expanded outlay to 13.5 billion US dollar from eight billion US dollar in the first phase.

He highlighted that so far 12 chip making projects have been approved in the next phase it will further increase.

(**Byte - Narendra Modi)**

In his address, the Prime Minister also mentioned about recently held BRICS Summit in New Delhi. He said, India successfully hosted the summit in which New Delhi Declaration was adopted with consensus of every member country. Mr Modi said, it is another major testament to the world's trust in India.

He said, young talents who are researching in India should come forward. Mr Modi said, the youth who are researching abroad should also join the development of advanced technologies in India. He urged industry leaders to spearhead Research and Development in the country. He added that this will be mutually beneficial, driving industry growth while empowering India's youth.

**<><>ANUPAM/DIPENDRA/ANAND/1445**

**SANJIO EP-I 17.09.2026**

**EARLY VAISHNAW-SEMICON 2026**

Union Minister for Electronics and Information Technology Ashwini Vaishnaw today said that India’s design capability is known across the world and that the approach under SEMICON 2.0 will be to promote semiconductor design companies. Addressing the press conference at SEMICON India 2026 in New Delhi, Mr Vaishnaw said that many large companies would like to enter semiconductor design as the scope and opportunities are huge now, while startups can bring in innovative solutions. Highlighting the second pillar of SEMICON 2.0 - Machines and Materials, Mr Vaishnaw said that many machine makers and capital equipment makers are participating in the event. He noted that one of them today announced a 5 billion dollar investment, while many others are looking to set up their bases in India.

**BYTE-ASHWINI VAISHNAW**

**<><>SAUMYA/AMAN/1652**

**SANJIO EP-I 17.09.2026**

**UPI CLARIFICATIONS**

All person to person UPI transcation will remain free enabling sending money to friends, paying at shops or scanning a QR code without any charges. Sources in the government said that vendors earning up to one

lakh rupees per month via UPI QR codes will continue to attract zero charges. They informed that all RuPay Debit Card linked UPI transactions will also continue to remain free of any charge.

As per the sources, around 96 per cent of person-to-merchant (P2M) UPI transactions will remain unaffected however transactions above two thousand rupees in essential sectors such as railways, fuel and others will attract a flat Merchant Discount Rate (MDR) of five rupees per transaction. While only large merchant transactions above two thousand rupees will attract a MDR of 0.4 per cent to be borne by merchants. The sources also said that a dedicated fund will be established to promote UPI adoption among small merchants. An amount equivalent to five per cent of total MDR collections will be contributed to the fund. This fund will support wider UPI acceptance, sustained usage and the inclusion of small businesses in India's digital payment ecosystem. The new UPI framework seeks to strengthen the long term sustainability of UPI while keeping payments free for individuals and protecting small merchants.

**<><> SAMARTH/DIPENDRA/1640**

**SANJIO EP-I 17.09.2026**

**REV JAISHANKAR - BHUTAN**

External Affairs Minister Dr S Jaishankar joined Bhutan Prime Minister Tshering Tobgay and Foreign Minister DN Dhungyel in launching second phase of international UPI for Bhutanese citizens visiting India. Dr Jaishankar is on a two day visit to Thimpu, Bhutan. In a social media post, he said that together with the use of UPI in Bhutan, this completes two-way UPI-based digital payment connectivity between India and Bhutan. They also witnessed exchange of MoU on extending the Nehru Wangchuck Scholarship Scheme for higher education by Bhutanese students at Indian institutions. Dr Jaishankar termed this a step forward for India-Bhutan cooperation in education and capacity building.

The External Affairs Minister also handed over 54 ‘Made in India’ electric vehicles to Prime Minister Tobgay. The Minister said India is supporting Bhutan’s advances towards e-mobility and sustainability transport.

Earlier, Dr Jaishankar called on the Bhutan Prime Minister, saying that he deeply values Mr Tobgay's sentiments for India-Bhutan unique ties of friendship and cooperation. In a social media post, Dr Jaishankar said India stands firmly committed to Bhutan’s progress and prosperity.

**<><>Suparna/1748**

**SANJIO EP-I 17.09.2026**

**FINANCE MIN. - CONFERENCE**

The Finance Ministry will organise a two-day Conference on Financing India's Journey towards Viksit Bharat in New Delhi from tomorrow. The Ministry said that the conference will be held for Finance Ministers and Finance Secretaries of States and Union Territories. Finance Minister Nirmala Sitharaman along with Several Chief Ministers and Finance Ministers from the States will be present during the conference. Additionally, Secretary of Ministry of Statistics and Programme Implementation, Dr Saurabh Garg will highlight the importance of measuring growth outcomes in India's journey towards Viksit Bharat. Secretary, Ministry of Electronics and Information Technology, S. Krishnan will briefly highlight the role of new-age technology in good governance. The Ministry said that the Conference will bring together academic rigour and practical policy to deliberate on financing challenges and policy priorities for India's development journey. The conference will have three thematic sessions including macroeconomic overview, financing agricultural transformation and financing the energy transition.

**<><>ARZOO/SUPARNA/1749**

**SANJIO EP-I 17.09.2026**

**COAL MINISTRY-AUCTION**

The Coal Ministry has launched the 16th Round of Commercial Coal Mine Auctions in New Delhi today. This round offers 25 coal blocks, comprising 21 fully explored and four partially explored mines, across nine coal-bearing states-Arunachal Pradesh, Bihar, Chhattisgarh, Jharkhand, Madhya Pradesh, Maharashtra, Odisha, Telangana and West Bengal. The Ministry said that a total of 147 coal mines have been auctioned till date, with cumulative expected annual revenue of over 47 thousand five hundred crore rupees and projected capital investment of more than 55 thousand crore rupees across nine coal-bearing states.

Addressing the event, Minister of State for Coal and Mines, Satish Chandra Dubey highlighted coal's vital role in powering India's growth. Mr Dubey noted that there has been a significant increase in India's coal

production and for the second consecutive year it has crossed the 1-billion-tonne mark. He also emphasised on the need to unlock India's domestic coal resources, enhance production and reduce dependence on imports, while ensuring efficient and sustainable utilisation of the country's coal reserves.

**<><>SAUMYA/AMAN/1749**

**TRIPTI MP-II 17.09.2026**
**CRICKET - IND VS AFG**

In Men's Cricket, India will play the final match of the three match T20 International series against hosts Afghanistan at the Arun Jaitley Stadium in Delhi this evening. The match will begin at 7.30 PM Indian Standard Time. India has already secured the series with convincing wins in the first two matches, while Afghanistan has only managed brief moments of resistance. Abhishek Sharma set the pace in the opening win, and Sanju Samson's 22-ball 57 wrapped up the second. India's attack has been equally dominant, boosted by the return of Jasprit Bumrah and Arshdeep Singh alongside strong overs from Nitish Kumar Reddy.

**<<<>>> KAUMUDEE/CB/ 0601**

**SANJIO EP-I 17.09.2026**

**CHOUHAN - GRAM G**

Union Minister for Rural Development, Agriculture and Farmers Welfare Shivraj Singh Chouhan has directed officials to explore how the Viksit Bharat-GRAM G Scheme can contribute to building Viksit Gaon. Addressing a national workshop, organised on the Viksit Bharat-G RAM G. Mr Chouhan stressed that along with providing employment, the scheme should facilitate the creation of assets that remain useful to rural communities over the long term and help make villages self-reliant and developed. The Minister directed officials to conduct random inspections of works being undertaken under the scheme. He said that work should not merely mean digging soil at one place and dumping it at another. He stressed that, keeping in view the objective of "Viksit Gaon for a Viksit Bharat", works under the scheme should create a strong foundation for village development and strengthen the rural economy.

Mr Chouhan also emphasised adherence to the wage-material ratio under the scheme. He said that at the district level, 60 per cent of the funds are to be spent on wages and 40 per cent on material. The Minister also planted saplings in New Delhi on the occasion of Prime Minister Narendra Modi’s birthday. The workshop was attended by elected representatives of Panchayati Raj Institutions, Commissioners and senior officials of States and Union Territories, and other participants.

**<><>NITIKA/AMAN/1726**